ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -111 పేజీలు - 04 వెల - 04/- శుక్రవారం 8 మే 2026


# తమిళనాడులో పొలిటికల్ థ్రిల్లర్..

## ప్రభుత్వ ఏర్పాటుపై సస్పెన్స్

- లిఖితపూర్వకంగా బలం చూపించాకే ప్రమాణ స్వీకారం
- 118 మంది ఎమ్మెల్యేల సంతకాలతో తిరిగి రండి
- అప్పటి వరకు వేరే ఎవరికీ అవకాశం ఇవ్వను
- విజయ్‌ను మళ్లీ తిప్పి పంపిన తమిళనాడు గవర్నర్ ఆర్లేకర్



# సంపద సృష్టితోనే అభివృద్ధి సాధ్యం






- అభివృద్ధి లేకుంటే సంక్షేమం లేదు
- రిఫార్మ్స్, ఇన్నోవేషన్, డెలివరీ చాలా ముఖ్యం
- వారసత్వంగా రూ.9,74,000 కోట్లు అప్పు
- రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాం
- కలెక్టర్ల సమిష్టి కృషితోనే సమస్యలకు పరిష్కారం
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు

**అమరావతి, మే 07, ఆంధ్ర ప్రగతి** అభివృద్ధి లేకుంటే సంపద లేదని.. సంపద లేకుంటే సంక్షేమం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మనం అందించే సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ గురువారం సచివాలయంలో జరుగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. అధికారులు సమష్టిగా పనిచేసి.. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ప్రజాసమస్యలను వందశాతం పరిష్కరించాలని మార్గనిర్దేశర చేశారు. వారసత్వంగా రూ.9,74,000 కోట్లు అప్పుగా వచ్చాయని సీఎం చంద్రబాబు తెలిపారు. జగన్ హయాంలో కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన స్కీముల నుంచి రూ. 10వేల కోట్లు డైవర్ట్ చేశారని ధ్వజమెత్తారు. దీంతో వారు డబ్బులు ఇవ్వలేదని మిగతా2లో...

# భూ రికార్డుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

- రైతుల చేతికే భూముల డిజిటల్ లాకింగ్
- -రెండేళ్లకే అసైన్డ్ ఇళ్ల పట్టాలపై సర్వ హక్కులు
- సింగపూర్ విధానాల అనుసరణతో ఉత్తమ రాష్ట్రంగా ఏపీ
- - కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్



# ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?

## - లోకేశ్ ఆసక్తికర పోస్ట్



**అమరావతి, మే 07 ఆంధ్ర ప్రగతి** సోషల్ మీడియా ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. 'ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?' అంటూ ఓ వీడియోను పోస్ట్ చేశారు. వీడియోను పోస్ట్ చేసిన లోకేశ్.. అందులో నీట్‌గా టక్ వేసుకుని, ట్రెండీ కళ్లజోడు పెట్టుకుని.. న్యూ లుక్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్(బు÷-లలెట్) డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్నట్లు కనిపించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. మంత్రి లోకేశ్ లుక్‌ను పరిశీలించిన నెటిజన్లు ఏపీకి ఎవరు వస్తున్నారో కనిపెట్టేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఆంధప్రదేశ్‌కు రాబోతున్నట్లు అంచనా వేశారు. బుధవారం నాడు ముఖ్యమంత్రి మిగతా2లో...

# ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్).. డేటా కోసం వైసీపీ డిమాండ్

- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు ముందు డిజిటల్ డేటా ఇవ్వాలని వైసీపీ డిమాండ్
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కోరిన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి
- ఓటర్ల అక్రమ తొలగింపులు, డూప్లికేట్ ఎంట్రీలపై తీవ్ర ఆందోళన వ్యక్తం
- పారదర్శకత కోసం గుర్తింపు పొందిన పార్టీలకు జాబితా అందించాలని విజ్ఞప్తి

**అమరావతి, మే 07, ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో జరగనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని వైసీపీ డిమాండ్ చేసింది. ఈ ప్రక్రియకు ఉపయోగించే ఓటరు జాబితాను సెర్చ్ చేయగలిగే డిజిటల్ ఫార్మాట్‌లో తమకు అందించాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో)ను కోరారు.

ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగాలంటే, ఓటరు జాబితా పూర్తి వివరాలు రాజకీయమిగతా2లో...

# దూసుకొస్తున్న ద్రోణి.. రెండు తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన..!



**అమరావతి మే 07 ఆంధ్ర ప్రగతి :** భానుడి భగభగలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. కర్ణాటక నుంచి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వాతావరణ మార్పులవల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి వాతావరణం చల్లబడే అవకాశం ఉందని తెలిపింది.ఇక తెలంగాణ విషయానికి వస్తే.. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోపాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాలవర్షాల నేపథ్యంలో ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయట తిరగవద్దని అధికారులు సూచించారు.ఆంధ్రప్రదేశ్‌లో కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ముఖ్యంగా రైతులు కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. మిగతా2లో...

# నిజాయితీ, సేవాభావంతో పనిచేయండి

- భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి
- ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి పొంగులేటి పిలుపు




**హైదరాబాద్, మే 07,(రిపబ్లిక్ న్యూస్)::** ఎంతో మంది మధ్య పోటీపడి, నిబద్ధతతో కష్టపడి సాధించిన గ్రూప్-1 డిప్యూటీ కలెక్టర్ల ఉద్యోగాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు సూచించారు. వ్యక్తిగతంగానే కాకుండా ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావాలని, ముఖ్యంగా సమాజంలోని మిగతా2లో...

# పదేళ్ల బిఆర్ఎస్ కన్నా రెండేళ్ల కాంగ్రెస్ బెటర్

- 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ
- బిఆర్ఎస్ నేతల విమర్శలు చూసి రైతులు నవ్వుకుంటున్నారు
- రైతులు ఆర్థానికి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి
- వరంగల్ రైతుమేళాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల




**హనుమకొండ, మే 07, ఆంధ్ర ప్రగతి :** బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్లలోనే చేశారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు మిగతా2లో...




# మహానాడు కన్వీనర్‌గా లోకేశ్

# సంపద సృష్టితోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. రూ.1,30000 వేల కోట్లు అప్పులు చెల్లించకుండా ఉంచేశారని మండిపడ్డారు. ఏపీని పునఃనిర్మిస్తామని తాను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. రిఫార్మ్, ఇన్నోవేషన్, డెలివరీ అనేది చాలా ముఖ్యమని చెప్పుకొచ్చారు. అందరి సహకారంతో రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వచ్చిందని.. ఇది సమష్టి విజయమని ఉద్ఘాటించారు. ఈ అవార్డు తనకు బాధ్యతతో కూడినది అని.. నిజానికి ఇలాంటి అవార్డులు పాజిటివ్ మూడ్ క్రియేట్ చేస్తాయని వ్యాఖ్యానించారు. మీ అందరి సహకారంతోనే తనకు ఈ అవార్డు వచ్చిందని అన్నారు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారని? ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారనే దానికి ఈ అవార్డు ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. మంత్రులు, సీఎస్ మొదలుకుని... గ్రామస్థాయి అధికారి వరకు పనిచేయడం వల్లే ఈ అవార్డు దక్కిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను ఏపీకి తీసుకురాగలిగామని సీఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు తీసుకువచ్చామని చెప్పుకొచ్చారు. గ్రీన్ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు రూ.23లక్షల కోట్ల ఎంవోయూలు పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికే జరిగిన ఎంవోయూల ద్వారా 24లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వివరించారు. దేశంలోని అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయని వెల్లడించారు. వారానికో కంపెనీ తీసుకొస్తున్నామని.. రోజుకో శంకుస్థాపన చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌కు రెండు జిల్లాల నుంచి కొత్తగా కలెక్టర్‌లు వచ్చారని తెలిపారు. ఎన్నికల్లో ప్రజల మ్యాండేట్ నిన్న కూడా చూశామని... సరిగా పనిచేయకపోతే ప్రజలు ఆదరించరని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనారోగ్యం కారణంగా ఈ సమావేశానికి రాలేకపో యారని... తాము ఇద్దరం కలిసి ఇచ్చిన హామీలు నేరవేర్చాల్సి ఉంటుందని చెప్పారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లు ఏపీలో ఏమాత్రం అభివృద్ధి లేకపోయినా ఇప్పుడు చాలా వరకూ ట్రాక్‌లో పెట్టగలిగామని అన్నారు. ఆర్థిక అసమానతలు పరిష్కరించి జీవన ప్రమాణాలు పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల కలయికే కూటమి ప్రభుత్వమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో డెలివరీ లీకేజిలు ఎక్కువగా ఉండేవని... ఇప్పుడు డీబీటీ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నిధులు వెళ్తున్నాయని వివరించారు. జగన్ హయాంలో ఏపీలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రోడ్ల అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. వివిధ పాలసీలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చెప్పుకొ చ్చారు. ప్రజల సంతృప్తి స్థాయిని కొలమానంగా పెట్టుకుని పాలన అందిస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు కలెక్టర్ రిపోర్టు పంపేవారని.. అయితే వారు ఇప్పుడు పంపక్కరలేదని... తామే పంపిస్తామని అన్నారు. ప్రజా సమస్యలు అన్నింటిని పాజిటివ్‌గా పరిష్కరించాలని ఆదేశించారు. వ్యవస్థను మ్యానేజ్ చేయడానికి కాదని.. దాన్ని మార్చడానికి ఈ ప్రభుత్వం ఉందని తెలిపారు. డబ్బు లేదనేది నిజం కాదని... డబ్బును సృష్టించి పనులు చేయించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. సదస్సులో మంత్రులు, సిఎస్ , డిజిపి తదితరు అధికారులు పాల్గొన్నారు.

# తమిళనాడులో పొలిటికల్ థ్రిల్లర్.. ప్రభుత్వ ఏర్పాటుపై సస్పెన్స్

**చెన్నై, మే 07, ఆంధ్ర ప్రగతి**తమిళనాడు రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా సినీ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే ఆవిర్భవించినప్పటికీ అధికారం మాత్రం ఇంకా అందని ద్రాక్షలాగే మిగిలిపోయింది. రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ గురువారం వరుసగా రెండో రోజు కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న టీవీకే అధినేత విజయ్ ప్రతిపాదనను తిరస్కరించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు విజయ్ గురువారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను మళ్లీ కలిశారు. అయితే 118 మంది ఎమ్మెల్యేల మద్దతు పొందిన తర్వాతే తిరిగి రావాలని గవర్నర్ ఆయనను కోరారని లోక్‌భవన్ వర్గాలు తెలిపాయి. టీవీకేకు ఇంకా అవసరమైన సంఖ్యాబలం తక్కువగా ఉందని, ప్రమాణ స్వీకార ప్రక్రియ జరగడానికి ముందు 118 మంది ఎమ్మెల్యేల సంతకాలతో తిరిగి రావాలని గవర్నర్ విజయ్‌కు చెప్పినట్లుఆ వర్గాలు తెలిపాయి.దయచేసి 118 సంతకాలతో రండి. టీవీకేకు మెజారిటీ ఉందని నిరూపించండి. అప్పుడు ప్రమాణ స్వీకారం జరుగుతుంది అని గవర్నర్ విజయ్‌తో చెప్పినట్లు తెలిసింది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థిరంగా ఉండి, కూలిపోకుండా ఉండేందుకే గవర్నర్ లిఖితపూర్వక మద్దతుపై పట్టుబట్టారని ఆ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఏ ఇతర పార్టీని ఆహ్వానించబోమని గవర్నర్ విజయ్‌కు హామీ ఇచ్చారని కూడా తెలిపాయి. తమ సంఖ్యా బలానికి మద్దతుగా సంతకాలతో తిరిగి రావాలని టీవీకేను గవర్నర్ కోరారు. ఆ తర్వాత విజయ్ ప్రమాణ స్వీకారం చేస్తారు. ఏఐఏడీఎంకే నాయకుడు ఎడప్పాడి కే పళనిస్వామి గవర్నర్‌తో ఎలాంటి అపాయింట్‌మెంట్ కోరలేదని సంబంధిత వర్గాలు చెప్పాయి.ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం మే 9న ముగియనున్నందున కొత్త ప్రభుత్వంపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్ అర్లేకర్‌కు మరి కొన్ని రోజుల వ్యవధి ఉంది. ముందు రోజు కూడా విజయ్ 112 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్‌ను కలిశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్ నుంచి విజయ్ మద్దతు పొందినప్పటికీ విజయ్ తనకు పార్టీ అండ ఉందని గవర్నర్‌కు మౌఖికంగా తెలియచేసి సంఖ్యాబలాన్ని మరింత పెంచుకోవడానికి మరికొంత సమయం కోరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అయితే ఈ సంఖ్య సరిపోదని విజయ్‌కు తెలియచేసిన గవర్నర్ 118 మంది ఎమ్మెల్యేల మద్దతుతో తిరిగి రావాలని కోరినట్లు తెలిసింది. దీంతో మళ్లీ కొత్త యత్నాలకు ఇది నాంది పలుకుతున్నది.

**విజయ్‌కు అవకాశం ఇవ్వండి**

విడుతలై చిరుతైరల్ కచ్చి(వీసీకే) అధినేత తొల్ తిరుమవళవన్ గురువారం గవర్నర్ అర్లేకర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు విజయ్‌ను ఆహ్వానించి సభలో తన మెజారిటీని నిరూపించుకోవ డానికి అవకాశం కల్పించాలని కోరారు. తమిళనాడు రాజకీయాల్లోకి బీజేపీ చొరబడి గందరగోళాన్ని సృష్టిస్తున్నదని స్థానిక మీడియాతో మాట్లాడుతూ తిరుమవళవన్ ఆరోపించారు. ఏకైక అతిపెద్ద పార్టీ నాయకుడిగా ఉన్న విజయ్‌ను పదవీ బాధ్యతలు చేపట్టే ందుకు, ఆ తర్వాత అసెంబ్లీలో మెజారిటీని నిరూపించుకునేందుకు అనుమతించాలని ఆయన కోరారు. ఇప్పుడు బీజేపీ లేదా అమిత్ షా, మోదీ తమిళనాడు రాజకీయాల్లో జోక్యం చేసుకుని గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. టీవీకేని ఏకైక అతిపెద్ద పార్టీగా ప్రజలు ఎంచుకున్నారు.అందువల్ల ఆయనను పదవీ బాధ్యతలు చేపట్టడానికి అనుమతించాలి. రాజ్యాంగం కూడా అదే నిర్దేశిస్తున్నది అని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించకపోవడాన్ని తీవ్రంగా విమర్శించిన ఎంఎన్ఎం నేత కమల్ హాసన్ ఇది తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పును అగౌరవపర్చడం, అవమానపర్చడమేనని అన్నారు. డీఎంకే నేత ఏ శరవణన్ కూడా విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఎన్నికల ముందు ఎలాంటి పొత్తులు పెట్టుకోకుండా అతి పెద్ద పార్టీగా నిలిచిన టీవీకేను ఆహ్వానించడం సముచితమని అన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ కన్నా రెండేళ్ల కాంగ్రెస్ బెటర్

(మొదటి పేజీ తరువాయి)

రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశారని చెప్పారు. రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. గురువారం హనుమకొండలో జరిగిన రైతుమేళాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి రైతు మేళాలో తుమ్మల పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు వరంగల్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చౌకబారు వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో అసత్యాలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎగ్గొడితే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారని ప్రస్తావించారు. యుద్ధం వల్ల యూరియా ఆగిపోయినా మన రైతులకు యూరియా అందించామని మంత్రి తుమ్మల తెలిపారు. యూరియాపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా రూ.లక్షకోట్లను రైతుల కోసం ఖర్చుపెట్టామని తెలిపారు. కేసీఆర్ హయాంలోని అవినీతి, అహంకారాన్ని రైతులు ఎప్పటికీ మరచిపోరని చెప్పుకొచ్చారు. కాకతీయుల గడ్డపై కేటీఆర్, తదితరులు చేసిన ప్రసంగాన్ని ప్రజలంతా అసహ్యించు కుంటున్నారని విమర్శించారు. మొక్కజొన్నలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్నలు వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని వేదికపైనే కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. దేశంలో రైతులకు యూరియా అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు సంబంధించిన అంశంలో వెనకడుగు వేయబోమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కొంతమంది తనను అవమాన పరచాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. అన్నదాతలు పంట మార్పిడి చేయాలని, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశర చేశారు. రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ సర్కార్ రూ.21 వేల కోట్లను జమ చేసింది. రూ.లక్ష రుణమా ఫీని కేసీఆర్ పదేళ్లలో ఏనాడూ పూర్తి చేయలేదు. రుణ మాఫీకి బీఆర్ఎస్ ఐదేళ్ల సమయం తీసుకోవడంతో.. వాళ్లిచ్చింది వడ్డీలకు కూడా సరిపోలేదు. ఒక్క రైతుబం ధు ఇచ్చి.. మిగతా పథకాలన్నింటినీ నిలిపివేశారు. బీఆర్ఎస్ అహంకార వైఖరిని ప్రజలు ఇంకా మర్చిపోలేదు. మళ్లీ ఆ పార్టీకి అధికారం ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేరు. ఇవాళ రైతులకు అప్పులు తక్కువున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందుందని తుమ్మల తెలిపారు.

# భూ రికార్డుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

**అమరావతి ప్రతినిధి, మే 07, ఆంధ్ర ప్రగతి**

గత ప్రభుత్వం విధ్వంస పాలన నుండి రెండేళ్లలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో ప్రారంభమైన కలెక్టరల్ల కాన్ఫరెన్స్లో మంత్రి పాల్గొన్నారు.

**భూ రికార్డులు తారుమారు చేయడానికి అస్కారం లేదు**

ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే రాష్ట్రానికి 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. సూపర్ సిక్సకు మించి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రెవెన్యూ వ్యవస్థలోనూ ఈ రెండేళ్లలో సమూల సంస్కరణలు తెచ్చామన్నారు. భూ రికార్డులు తారుమారు చేయడానికి ఎటువంటి అస్కారం లేకుండా ప్రతి దశలోనూ భూ యజమానికి ఈ కెవైసీ సదుపాయం కల్పించామన్నారు. పట్టా భూముల 1బి, అడంగల్ ను ఆన్లైన్లో భూ యజమానులే స్వంతంగా లాక్ చేసుకునే అవకాశం కల్పించామన్నారు. భూయజమానుల అనుమతి లేకుండా ఏ అధికారి కూడా మ్యుటేషన్లు గానీ, రిజిస్ట్రేషన్లు గానీ చేసే అవకాశం ఉండదన్నారు. కొత్త పాస్ బుక్ కూడా ఈకేవైసీ చేసి డ్రాఫ్ట్ పాస్ పుస్తకాన్ని రైతులకు చూపించి వారు సంతృప్తి చెందిన తర్వాతే ముద్రణకు పంపిస్తున్నామన్నారు. పేదలకు అసైన్ చేసిన ఇళ్ల పట్టాలకు గతంలో పదేళ్ల తర్వాత సర్వ హక్కులు కల్పిస్తే కూటమి ప్రభుత్వం రెండేళ్ల తర్వాత సర్వ హక్కులు కల్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీని వల్ల బడుగు కుటుంబాలకు ఆర్థిక భరోసా దోరుకుతుందన్నారు. పట్టణ గరిష్ఠ భూ పరిమితి చట్టం కింద నిషేధ జాబితాలో ఉన్న స్థలాల క్రమబద్దీకరణ గడువు తేదీని ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు పొడిగిస్తున్నామన్నారు. క్రమబద్దీకరణ ప్రక్రియను కూడా సులభతరం చేశామని, గతంలో ప్రభుత్వం వద్దకు రావాల్సి ఉండగా ప్రస్తుతం సీసీఎల్ఏదే స్థాయిలోనే ఆదేశాలు ఇచ్చే విధంగా సవరణ చేశామన్నారు. విలేజ్ సర్వీసు ఇనాం భూములను 22ఎ నిషేధిత జాబితా నుండి తొలగిస్తూ 1.36 లక్షల ఎకరాలకు విముక్తి కల్పించామన్నారు. రాష్ట్రంలో 33,440 ఎకరాల షరతుల గల పట్టా భూములు ఉండగా 33,012 ఎకరాల భూములపై కూడా రైతులకు పూర్తి హక్కులు కల్పించామన్నారు. తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసిన భూములను రద్దు పరిచే అధికారాన్ని కలెక్టర్లు సక్రమంగా అమలు చేయాలన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ డిపార్టమెంట్లను అనుసంధానించి బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా భూమి రికార్డులకు అత్యున్నత భద్రత కల్పిస్తున్నామన్నారు. కలెక్టర్లంతా ప్రభుత్వ ఆశయాలు, ఉద్దేశ్యాలను మరింత లోతుగా అర్ధం చేసుకొని చిత్తశుద్దితో పని చేయాలన్నారు.

**సింగపూర్ పర్యటనలో ఎంతో నేర్చుకున్నాం**

వారం రోజుల పాటు సాగిన సింగపూర్ పర్యటనలో పాలనకు సంబంధించి ఎన్నో విషయాలు నేర్చుకున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గతంలో ఎన్నోసార్లు సింగపూర్ పర్యటనకు వెళ్లినప్పటికీ ఈ పర్యటన మాత్రం చాలా ప్రత్యేకమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గ్రామ, వార్డు సచివాలయాల రూపంలో భారీ వ్యవస్థ ఉండగా సింగపూర్ తన పనులను చాలా ఖచ్చితంగా, సమన్వయంతో చేయడంలో మేటి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ తనకున్న విస్తృతమైన వ్యవస్థను, సింగపూర్ లాంటి ఖచ్చితత్వంతో కలిపి ముందుకు తీసుకెళ్లాలన్నారు. మనం 500 రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నప్పటికీ సింగపూర్ లాగా వాటన్నింటినీ ఒకే చోట, సులభంగా అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న బలమైన వ్యవస్థలైన ఆర్టీజీఎస్, మీ భూమి, సింగిల్ డెస్క్ వంటి ఉండగా, వాటినకి సింగపూర్ మాదిరి ఒకదానితో ఒకటి అనుసంధానించి పని చేయించాలన్నారు. ఏపీ ప్రభుత్వం పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నప్పటికీ సింగపూర్ ప్రభుత్వం మాదిరి పరిశ్రమలు రాక ముందే భూమిని, మౌళిక వసతులను సిద్దం చేసి ఉంచేలా చూడాలన్నారు. ఏపీలో ప్రభుత్వ శాఖలు, జిల్లా పరిపాలన పటిష్టంగా ఉన్నప్పటికీ సింగపూర్ లాగా అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేసేలా చూసుకోవాలన్నారు. ఇప్పటికే ఏపీ దేశంలో ఉత్తమ విధానాలను అనుసరిస్తూ ఉండగా సింగపూర్ విధానాలను కూడా మేళవింపు చేసుకుంటే ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా మారుతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# విశాఖ బీచ్‌రోడ్‌లో అల్లూరి స్ఫూర్తి యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. అల్లూరి విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ యాత్ర ఆయన జీవితం, పోరాటం సంబంధిత ప్రాంతాల మీదుగా సాగింది. బ్రిటిష్ వారు అల్లూరి సీతారామరాజును బంధించిన మంప గ్రామం మీదుగా, ఆయనను కిరాతకంగా కాల్చి చంపిన రాజేంద్రపాలెం ప్రాంతాన్ని బీజేపీ నేతలు సందర్శించనున్నారు. అక్కడ నుంచి అల్లూరిని ఆంగ్లేయులు సమాధి చేసిన కె.డి.పేట చేరుకొని ఘన నివాళులు అర్పించనున్నారు.

# ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదముద్ర వేసింది. అందులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీకి రాబోతోందంటూ ఇన్‌డైరెక్ట్‌గా ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

# నిజాయితీ, సేవాభావంతో పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

'పూరెస్ట్ ఆఫ్ ది పూర్' కు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలవాలని ఉద్బోధించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన 44 మంది గ్రూప్-1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించాల్సిన కీలక బాధ్యత రెవెన్యూ శాఖ అధికారులపై ఉంటుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఛాలెంజ్‌గా స్వీకరించి ముందుకు సాగితే కలిగే సంతృప్తి అమూల్యమని అన్నారు.దర్పవంతమైన సేవలతో భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని యువ అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు కన్వీనర్‌గా లోకేశ్

**అమరావతి,మే 07 ఆంధ్ర ప్రగతి** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ వేదికగా టీడీపీ మహానాడు- 2026 ను నిర్వహించనున్నారు. ఈ మహానాడు నిర్వహణకు వివిధ కమిటీలను పార్టీ హైకమాండ్ నియమించింది. మొత్తం 21 కమిటీలను నియమించింది. సమన్వయ కమిటీ కన్వీనర్‌గా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్ నియమించింది. ఈ మహానాడు మే 27న ప్రారంభమై.. 29వ తేదీతో ముగియనుంది.ఈ మహానాడు నిర్వహణ కోసం మే 6వ తేదీన ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటి రెండు రోజులు 20 వేల మంది డెలిగేట్స్ ఈ మహానాడుకు వస్తారని.. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ ముగింపు సభకు దాదాపు ఏడు లక్షలకు పైగా కార్యకర్తలు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు.

# ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్).. డేటా కోసం వైసీపీ డిమాండ్

పార్టీలకు అందుబాటులో ఉండటం అత్యవసరమని అప్పిరెడ్డి అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల వారీగా, బూత్‌ల వారీగా సులభంగా వెతకగలిగేలా డిజిటల్ జాబితాను ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం ఓటర్ల జాబితాలో అక్రమ తొలగింపులు, డూప్లికేట్ ఎంట్రీలు, ఓటర్ల మార్పిడి వంటి అంశాలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణల ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలు, భద్రతా చర్యలను బహిర్గతం చేయాలని కోరారు. సరైన ప్రక్రియ పాటించకుండా ఏ ఒక్క నిజమైన ఓటరునూ ఓటు హక్కుకు దూరం చేయకూడదని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ కోసం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సంబంధిత డిజిటల్ ఓటరు డేటాను తక్షణమే అందించాలని సీఈవోను కోరారు.

# మే 15న ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




అమరావతి **మే 07, ఆంధ్ర ప్రగతి** విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ నెల 15న నోటిఫికేషన్ జారీ చేస్తామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శి కోన శశిధర్ చెప్పారు. సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో పది సూత్రాల అమల్లో భాగంగా పాఠశాల, ఉన్నత విద్య అంశాలపై మాట్లాడారు. అధ్యాపక పోస్టుల భర్తీ డిసెంబర్ 2026 నాటికి నియామకాలు పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో మెరుగైన స్థానం సాధించేలా పరిశోధన, పరిశ్రమల భాగస్వామ్యం, అంతర్జాతీయ అవగాహన ఒప్పందాలపై దృష్టి సారిస్తునట్లు చెప్పారు. ఎఫ్ఆర్ఎస్, లీప్ హైయర్, యూనిఫైడ్ అఫిలియేషన్ పోర్టల్ వంటి డిజిటల్ వ్యవస్థల ద్వారా విద్యార్థులు, అధ్యాపకుల వివరాలను రియల్ టైంలో పర్యవేక్షించే విధానాన్ని అమలు చేస్తునట్లు తెలిపారు.

ఆధార్ ఆధారిత ధృవీకరణ ద్వారా కౌన్సెలింగ్ సమయంలో కుల ధ్రువీకరణ పత్రాల అవసరాన్ని తొలగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం 32 లక్షలకుపైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని చెప్పారు. 2026-27 విద్యాసంవత్సరానికి మరో 3.20 లక్షల మంది విద్యార్థులను చేర్చి మొత్తం నమోదు సంఖ్యను 35.21 లక్షలకు చేర్చే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 8 మే 2026

# టీవీకే అధినేత జోసెఫ్ విజయ్ ని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకపోవడం

# గవర్నర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే..!





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 07:** భారతదేశ చరిత్రలో టీవీకి అధినేతను టీవీకే అధినేత జోసఫ్ విజయ్ ని 108 సీట్లు సాధించిన అధినేతను ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించకపోవడం తమిళనాడు గవర్నర్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డాడు. ప్రజా తీర్పును గవర్నరు పాటించాల్సిందే. గవర్నర్ తీరు ప్రజాస్వామ్య విరుద్ధం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుంది. గతంలో మెజార్టీ లేకుండా వాజ్పేయి ప్రధాని అయ్యాడు. లోకసభలో తన బలాన్ని నిరూపించుకోలేక ప్రధానమంత్రి పదవికి రిజైన్ చేయడం జరిగింది. అదేవిధంగా 2018 వ సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో బిజెపికి 14 సీట్లు మాత్రమే వచ్చాయి, కాంగ్రెస్ పార్టీకి 78 సీట్లు రాగా జెడిఎస్ కు 38 సీట్లు వచ్చాయి. కర్ణాటక రాష్ట్రంలో మొత్తం అసెంబ్లీ సీట్లు 224 కాగా మ్యాజిక్ ఫిగర్ 112 అసెంబ్లీ సీట్లు రావాలి. ఏ పార్టీకి కూడా సరైన మెజార్టీ రాలేదు. హంగు వచ్చింది అయినప్పటికీ గవర్నర్ బిజెపికి మిగతా పార్టీల కంటే ఎక్కువ సీట్లు వచ్చాయి కాబట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటుకు బిజెపి ఏర్పాటు చేయాలని అనుమతించారు ఈ విషయాలు తమిళనాడు గవర్నర్ కి గుర్తు రావా? ఆ సమయంలో బిజెపి నాయకుడు యడ్యూరప్ప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు మరి అదే ఫార్ములా గవర్నరు తమిళనాడులో కూడా అమలు చేయాలి కదా! మీ బిజెపి పార్టీకి అయితే ఒక రూలు... వేరే పార్టీలకైతే ఇంకొక రూలు.. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కాదా? టీవీకే పార్టీ అత్యధిక అసెంబ్లీ స్థానాలు కలిగిన పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకపోవడం గవర్నరు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డాడు. తమిళనాడు రాష్ట్రంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుటకు గవర్నర్ టీవీకే పార్టీ అధినేతను రాజ్యాంగంలోని అధికరణను అనుసరించి ఆహ్వానించాలి.

తమిళనాడు రాష్ట్రంలో ఈటీవీలో జరిగిన శాసనసభ ఎన్నికలలో టీవీకే పార్టీ అత్యధిక స్థానాలు సాధించినందున గవర్నర్ భారత రాజ్యాంగంలోని 164 అధికరణను వినియోగించాలి. ఇందుకు సంబంధించిన రాజ్యాంగంలో ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. 164 (1) అధికరణ ను ఉపయోగించి విధాన సభ ఎన్నికల తర్వాత అత్యధిక స్థానాలు సాధించిన పార్టీ లేదా కూటమి నాయకుడిని గవర్నర్ ముఖ్యమంత్రిగా నియమించడం జరుగుతుంది. కానీ టీవీకె పార్టీ అత్యధిక స్థానాలు 108 స్థానాలు సాధించినప్పటికీ ఆహ్వానించకపోవడం గవర్నర్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడడం జరిగింది. అదేవిధంగా ముఖ్యమంత్రి నియామకం తరువాత ఆయన సలహా మేరకు ఇతర మంత్రులను గవర్నర్ రాజ్యాంగాన్ని అనుసరించి నియమిస్తారు. సంబంధించి అధికరణ 163 (1) ప్రకారం గవర్నరు తన విధులను నిర్వహించడంలో ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రిమండలి సలహా మేరకు పని చేస్తారు. చాలా సందర్భాలలో స్పష్టమైన మెజారిటీ ఉంటే ఆ ఎన్నికలలో గెలిచిన పార్టీ నాయకుడిని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించాలి. కానీ టీవీకే పార్టీ అధినాయకుడు జోసఫ్ విజయ్ 108 స్థానాలు పొందినప్పటికీ ఆహ్వానించకపోవడం మనువాద భావజాలాన్ని అనుసరించినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ అంగు అసెంబ్లీ ఏర్పడితే ఆ సందర్భంలో ఏ పార్టీకి మెజార్టీ రానప్పుడు తన విచక్షణ అధికారం ఉపయోగించి అంటే (డిస్క్రిషనరీ పవర్) ఉపయోగించి ప్రభుత్వమును ఏర్పాటు చేయగలరని భావించే నాయకుడిని ఆహ్వానించడం జరుగుతుంది. వీరితోపాటు రాష్ట్ర కార్యవర్గ అధికారాలు గవర్నర్ పేరుతోనే జరుగుతుంటాయి. 154 వ అధికరణ మరియు రాష్ట్ర పరిపాలన వ్యవహారాలు 166వ అధికరణ ప్రకారం కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని టీవీకే పార్టీ అధినేత విజయ్ ని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించకపోవడం గవర్నరు పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధంగా పాల్పడ్డట్లు స్పష్టంగా కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా విమర్శలకు దారి తీసింది.

## సాంప్రదాయ రాజకీయ పార్టీల వ్యూహాలను తిప్పి కొట్టిన టీవీ కే పార్టీ అధినేత జోసఫ్ విజయ్ .....దళపతి విజయ్

దేశంలోనీ దక్షిణాది రాష్ట్రాలలోనీ 2026 వ సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భారత రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించాయి. తమిళనాడు రాష్ట్రంలోని సుదీర్ఘకా డీఎంకే పార్టీ మరియు ఏఐఏడీఎంకే మధ్య సాగుతున్న రాజకీయ పోరు అందరికీ తెలిసినదే. వీరి రాజకీయాలకు తెర దించుతూ టీవీ కే పార్టీ అధినేత జోసఫ్ విజయ్ తన తొలి ప్రయత్నం లోనే తమిళగ వెట్రి కళగం దళపతి విజయ్ సంచలన విజయాన్ని నమోదు చేసి భారతదేశం రాజకీయాలలో ప్రధాన చర్చకు కారణమయ్యారు. తమిళనాడు రాష్ట్రంలోని విజయ్ ప్రస్థానం 2026 ఎన్నికల విశ్లేషణ తమిళనాడు రాజకీయాలలో సినిమా ధారల ప్రభావము కొత్తేమీ కాకపోయినా ఎంజీఆర్ తర్వాత ఆ స్థాయిలో ప్రజాదరణను పొందిన ఏకైక నాయకుడు దళపతి విజయ్, ప్రజల ఆదరణ పంది నేరుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించబోతున్న ఘనత జోసఫ్ విజయ్ కి దక్కింది. తమిళనాడు రాష్ట్రంలోని అధికార డిఎంకె పార్టీ కోటను బద్దలు కొట్టి టీవీకే పార్టీ ఘన విజయం సాధించడం వెనక బలమైన శ్రమ కారణాలు ఉన్నాయి.

## జోసఫ్ విజయ్ తన విజయానికి ఖరారు చేసిన మేనిఫెస్టో కీలకం

జోసఫ్ విజయ్ (దళపతి విజయ్) తన మేనిఫెస్టోలో కేవలం ప్రజలకు ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. అవే ఆయనను యువతకు మహిళలకు ప్రజాస్వామ్య వాదులకు చేరువచేశాయి. మహిళా సంక్షేమం కోసం ప్రతి నెల మహిళలకు 2500 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటన, పెళ్లి కానుకగా 8 గ్రాముల బంగారం మరియు ఒక పట్టు చీర హామీ మహిళా ఓటర్లను విశేషంగా ఆకర్షించింది. మరియు గ్యాస్ సబ్సిడీ భాగంగా ఏడాది చొప్పున ఆరు గ్యాస్ ఉచిత సిలిండర్ లను అందజేస్తామని ప్రకటించడం పేద మధ్యతరగతి కుటుంబాలలో భరోసా నింపింది. యువతకు ఉపాధిని కల్పించడానికి తమిళనాడును ఇండస్ట్రియల్ హబ్బుగా మార్చి లక్షలాది ఉద్యోగాల కల్పన చేస్తామన్న హామీ యువతలో నూతన ఉత్సాహము నింపింది. నీట్ రద్దు పోరాటం భాగంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం నీటి పరీక్ష రద్దుకు గట్టిగా నిలబడతామని మాటివ్వడం గ్రామీణ విద్యార్థుల మనసును గెలుచుకున్నాడు. పాత రాజకీయ వ్యవస్థలోని అవినీతిని మూలాలను అంతం చేస్తానని, వరదర్శకమైన న్యూ ఏజ్ పాలిటిక్స్ తీసుకొస్తానని జోసఫ్ విజయ్ ప్రముఖ హీరో ఇచ్చిన పిలుపు సామాన్యులను కదిలించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దళపతి విజయ్ జన నాయగన్ సినిమాని అనేక కారణాలతో విడుదల కాకుండా అడ్డుపడిన కేంద్ర సంస్థలైన ఈ డి తో దళపతి విజయ్ ని ముప్పు తిప్పలు పెట్టిన విజయ్ ఎక్కడ కూడా తన ఆత్మస్థైర్యం పోగొట్టుకోకుండా తన అభిమానులు నిరుత్సాహం పడకుండా ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండంత ధైర్యాన్ని తమిళ సమాజానికి నూరిపోశాడు.అందుచేత సినిమా ప్రపంచంలో జన నాయగన్ సినిమాని కేంద్ర ప్రభుత్వం అడ్డుకున్న తమిళ ప్రజల గుండెల్లో కొలువై ఉన్న జోసెఫ్ విజయ్ రాజకీయ పెను భూకంపాన్ని కేంద్ర ప్రభుత్వం ఎదురుకోలేకపోయింది. విజయ్ తల్లిదండ్రులు తండ్రి క్రైస్తవ మాదిగ వ్యక్తిగా తల్లి బ్రాహ్మణురాలుగా వివిధ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అవుతున్నది. అయినా కూడా విజయ్ తన రాజకీయ ప్రస్థానంలో కులం గురించి ప్రస్తావన లేకుండా మానవత్వమే తన కులంగా చెప్పుకొని కుల మతాలకు అతీతంగా ప్రజాస్వామ్య రాజ్యాంగ మానవతా నైతిక విలువలకి కట్టుబడి తన నాయకత్వాన్ని నిర్మించుకున్నాడు అందుకే అన్ని వర్గాల ప్రజలు విజయ్ నాయకత్వాన్ని బలపరిచారు. అంతేకాకుండా సంఘంలో సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన కోసం కృషి చేసిన రాణివేలు నాచియార్,అంజలై అమ్మాళ్,కామరాజ్,ఇ.వి రామస్వామి పెరియార్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాల మేరకు పనిచేస్తానని తమిళ ప్రజలని బలంగా నమ్మించగలిగాడు. 75 ఏళ్ల క్రితం డీఎంకే పార్టీ సాంస్కృతిక పునాదులకి అభిముఖంగా రెండు సంవత్సరాల క్రితం పార్టీ ఏర్పాటు చేసిన దళపతి విజయ్ తమిళ వేట్రీ కజగం పార్టీ కూడా మహనీయుల సిద్ధాంత మార్గంలోని తన సాంస్కృతిక రాజకీయ ప్రయాణం ఉంటుందని తమిళ ప్రజలనే కాదు యావత్ భారతీయ పౌరులను నమ్మించ గలిగాడు. ఇది జోసెఫ్ విజయ్ లోని గుణగణాలకి నీతినిబద్ధతకి నిజాయితీగల నాయకత్వానికి నిదర్శనంగా చూడాలి.

## ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీ ఓటమికి ప్రధాన కారణాలు:

అధికారంలో ఉన్న డీ.ఎం.కే పార్టీ ఈ ఎన్నికల్లో వెనుక బడటానికి అనేక కారణాలు విశ్లేషకులు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా చెబుతున్నారు.ప్రభుత్వ వ్యతిరేకత అంటే యాంటీ ఇన్ కంబెన్సీ అంటే అధికారంలో ఉన్న ప్రభుత్వం పాలకులపై ప్రజలలో ఉండే వ్యతిరేకత. పాత ప్రభుత్వం పనితీరు నచ్చక ఈ ఎన్నికల్లో డిఎంకె పార్టీని ఓడించి టీవీకే పార్టీకి అవకాశం ఇవ్వాలనే ప్రజల సెంటిమెంటును మనం యాంటీ ఇన్ కంబెన్సీ అని అంటారు. అధికార వ్యతిరేకత, అధికారపక్ష వ్యతిరేకత హామీలు నెరవేర్చనందున ప్రజలలో అభివృద్ధి లేకపోవడం అవినీతి ధరల పెరుగుదల ఎన్నికలలో డీఎంకే పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత తో టీవీకే పార్టీకి పటం కట్టారు.


ఐదేళ్ల పాలనలో కొన్ని హామీలు నెరవేర్చకపోవడం మరియు నిత్యావసర ధరల పెరుగుదల ప్రజల్లో ఆగ్రహం అసంతృప్తిని పెంచింది.వారసత్వ రాజకీయాలపై విరక్తి పెరిగి, ఉదయనిధి స్టాలిన్ ఎదుగుదల మరియు కుటుంబ పెత్తనంపై ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. ఇది విజయ్ వంటి కొత్త నాయకుడికి కలిసొచ్చింది.విజయ్ 'మాస్' అప్పీల్ ఏంటి అంటే జోసెఫ్ విజయ్‌కి ఉన్న అభిమానులు భారీ ఫ్యాన్ బేస్ కేవలం సినిమాకే పరిమితం కాకుండా, ఒక సైన్యంలా పనిచేసింది. డీఎంకే కేడర్ కంటే టీవీకే కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించారు, కార్యక్రమాలు చేపట్టారు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ స్వయంగా తన సొంత నియోజకవర్గం కోల్తూర్‌లో టీవీకే అభ్యర్థి చేతిలో ఓటమి పాలు కావడం డీఎంకే పతనానికి పరాకాష్టగా నిలిచింది. ఇది మాత్రమే కాకుండా కీలకమైన ప్రధాన అంశాలు ఏంటంటే 75 సంవత్సరాల డీఎంకే పార్టీ చరిత్రలో కరుణానిధి మరణానంతరం పెరియార్, అన్నదొరై పేర్లకు మాత్రమే ప్రాముఖ్యత ఇచ్చి డాక్టర్ బాబాసాహెబ్ కి గౌరవ సామాజిక విలువని ఇవ్వకపోవడం వలన ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం మాత్రమే డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ నామస్మరణ చేయడంతో దళితుల ఓట్లు చీలి, బహుజనుల హీరో ఐన దళపతి విజయ్ వైపు మొగ్గు చూపారు, నిరుద్యోగ యువతలో ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత విజయ్ గుణగణాలకి, నీతి నిబద్ధతకి ఆకర్షితులను చేసి డీఎంకే పార్టీ ఘోర ఓటమికి ముఖ్యమైన కారణంగా సామాజిక రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## నూతన రాజకీయ తమిళనాడు రాష్ట్ర దిశగా అడుగులు:

జోసెఫ్ విజయ్... విజయం తమిళనాడు రాష్ట్ర రాజకీయాల్లో ఒక సరికొత్త మార్పుకు సంకేతం. కుల, మత రాజకీయాలకు అతీతంగా "తమిళులే మన బలం" అనే బలమైన నినాదంతో ఆయన ముందుకు సాగారు. సంప్రదాయ రాజకీయ పార్టీల వ్యూహాలను తిప్పికొట్టి, సామాన్యుడి గొంతుకగా మారడం వల్లే ఈ అద్భుత ఘన విజయం సాధ్యమైంది. అంతిమంగా తమిళనాడు ప్రజలు మార్పును కోరుకున్నారని ఈ తీర్పు స్పష్టం చేస్తోంది. డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి దిగ్గజ నాయకుల పార్టీలను కాదని పేరు ప్రఖ్యాతులు ఉన్న ఒక సినీ నటుడికి పట్టం కట్టడం అనేది సామాన్య విషయం కాదు. ఇప్పుడు అందరి దృష్టి జోసెఫ్ విజయ్ పైన, ఆయన అందించబోయే 'వెట్రి' (విజయం) పాలన పైన ఉంది. అయితే తమిళనాడులో ఎక్కువ సీట్లు సాధించిన పెద్ద పార్టీగా టీవీకే అవతరించగా, డీఎంకే 60 సీట్లతో రెండవ స్థానాన్ని, ఏఐడీఎంకే 47 సీట్లతో మూడవ స్థానంలో ఉండగా, కాంగ్రెస్ ఐదు సీట్లు గెలుచుకుంది. స్థానిక పార్టీ లు సింగిల్ డిజిట్స్ గెలుచుకున్నాయి అయితే కాంగ్రెస్ లేదా స్థానిక పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం దలపతి విజయ్ కి కష్టతరం కాదు అనే విధంగా రాజకీయ ఫలితాలు ఉన్నాయి. తమిళనాడులో దళపతి విజయ్ అతి తక్కువ కాలం నుండి ప్రభుత్వాన్ని సింగిల్ గా ఏర్పాటు చేసేలా ప్రభావం చూపిస్తాడని రాజకీయ విశ్లేషకులు మేధావులు కూడా ఊహించలేదు కానీ తమిళనాడులో ఇలాంటి అద్భుతమైన, ఆశ్చర్యకరమైన రాజకీయ ప్రక్షాళన జరగడం తమిళనాడు రాష్ట్రంలో కొత్తేమీ కాదు, 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో ప్రాంతీయ పార్టీలైన డీఎంకే, అన్న డీఎంకే వారి యొక్క పరిపాలనను చూసి తమిళ ప్రజలు విసుగెత్తిపోయారు. అంతేకాకుండా తమిళనాడులో అక్షరాస్యత శతం ఎక్కువగా ఉండటం వల్ల నేటి యంగ్ జనరేషన్ కి చెందిన యువత కుల,మత, ప్రాంత, పార్టీలకతీతంగా టీవీకె పార్టీ అధినేత జోసఫ్ విజయ్ నాయకత్వ గుణగణాలు చూసి అతి స్వల్ప కాలంలోనే విజయ్ ద్వారా తమిళనాడు రాష్ట్రంలో గొప్ప సామాజిక రాజకీయ పరివర్తన జరగాలని భావించినట్లుగా తాజా రాజకీయ ఫలితాలు నిరూపణ చేశాయి.

## రెండు తెలుగు రాష్ట్రాల బడుగు బలహీన బహుజనుల నాయకులకు జోసెఫ్ విజయ్ ఆదర్శం కావాలి:

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతోకాలంగా బడుగు బలహీన బహుజన వర్గాలు రాజ్యాధికారం కోసం కృషి చేస్తున్నారు కానీ సక్సెస్ కాలేకపోతున్నారు. అయితే సాంప్రదాయక సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక ఉద్యమాలు నడిపిస్తున్న అగ్రకుల మనువాద రాజకీయ పార్టీలకి ఎన్నికల సమయంలో తమ జాతి ప్రజల ఓట్లు అమ్ముకుంటున్న దళిత బహుజన నాయకులకి తమిళనాడుకు చెందిన హీరో స్థాయి నుండి ముఖ్యమంత్రి కాబోతున్న దళపతి విజయ్ ఆదర్శంగా తీసుకొని నిబద్ధత కలిగిన రాజీపడని రాజకీయాలు తెలుగు రాష్ట్రాల్లోని దళిత బహుజన నాయకులు చేసినట్లయితే అతి కొద్ది కాలంలోనే తెలుగు రాష్ట్రాల్లో కూడా జనాభా దామాషా ప్రకారం మెజార్టీగా 90% ఉన్న బలహీన వర్గాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు,వెనుకబడిన అణగారిన కులాల రాజ్యాధికారం స్థాపించడం కష్టతరమైన పని ఏమీ కాదు. అయితే తెలుగు రాష్ట్రాల్లోని బహుజనులు ఓట్లు అమ్ముకోకుండా మందుకు బిర్యానీలకు ఆశపడకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కును సరైన పద్ధతిలో ఈ ఆయుధాన్ని ఉపయోగించుకున్నట్లయితే రాజ్యాధికారం సాధించవచ్చు. అంతిమంగా టివికే అధినేత దళపతి విజయ్ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలను ఎంత వరకు అమలు చేసి భవిష్యత్తులో తమిళనాడు రాజకీయాలనే కాదు, దేశ రాజకీయాలని ఎంతగా ప్రభావితం చేయగలడో భవిష్యత్ కాలమే సమాధానం చెప్పే వరకు వేచి చూడక తప్పదు ఈ విషయాలను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యావంతులు సామాన్యులు సైతం గ్రహించి రాజ్యాధికారం సాధిస్తారని మనువాద రాజకీయ పార్టీల కోటలను కూల్చుతారని ఆశిద్దాం



డా.జి.బాలస్వామి,
న్యాయవాది మరియు ఫ్రీలాన్స్ జర్నలిస్టు

# కళారాధన ఉచిత లలిత కళల వేసవి శిక్షణా శిబిరం ఘనంగా ప్రారంభం.

**..జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ.**

**..20 అంశాలలో, 32 మంది శిక్షకులతో నెలరోజుల పాటు ఉచిత శిక్షణ శిబిరం. -..జూన్ రెండవ తేదీ ముగింపు ఉత్సవం.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ మే 07:**
కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ, మహిళా వైద్య విభాగం, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరాన్ని స్థానిక కేవీఎస్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ చైర్మన్ ఏ. వి.ఆర్. ప్రసాద్, కే.ఎన్.ఎం. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షత, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, కార్య నిర్వాహక కార్యదర్శులు అన్నెం శ్రీనివాసరెడ్డి ,పత్తి రంగనాథ్, సాహితీ విభాగం కార్యదర్శి డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో
కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం మే 1వ తేదీ నుండి జూన్ 2 వ తేదీ వరకు "కళా సాధన- 2026" వేసవి శిబిరం నిర్వహించడం జరుగుతున్నదని, ఈరోజు లాంఛనంగా ప్రారంభించామన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ.. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. క్రమ శిక్షణ, ఏకాగ్రత మెరుగవుతాయని అన్నారు.
ప్రధానోపాధ్యాయులు అసదుల్లా మాట్లాడుతూ కళారాధన గత 25 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఇంత చక్కటి కార్యక్రమం ఒక కళాయజ్ఞంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. బాలలకు వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ శిక్షణ పొందిన బాలబాలికల చేత శిబిరం ముగింపు కార్యక్రమంలో ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిబిరంలో పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రం అందజేస్తామన్నారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదని తెలిపారు. ప్రదర్శనలకు అవసరమైనటువంటి కాస్ట్యూమ్స్, మేకప్ , లైటింగ్ సౌండ్ సిస్టం ఏర్పాట్లు అన్నీ కూడా కళారాధన ఆధ్వర్యంలో చేస్తామన్నారు. కోచ్ లకు గౌరవ పారితోషికం అందజేస్తామన్నారు. కోచ్ లకు ప్రతిరోజు అల్పాహారం ఏర్పాటు చేశామని చెప్పారు.
ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, క్యాంప్ కోఆర్డినేటర్ లు మజీద్, వెంకటేశ్వర్లు ,కోచ్ లు గణేష్ ,కళ్యాణి, లలిత సరస్వతి, సుహాసిని, ప్రజ్వల,మానస,రజాక్ బాలరాజు,, శివకుమార్, సుదర్శనం, బాలకృష్ణ,నాగేంద్ర,రాజేంద,సతీష్ ,మధు, సీతారాం,వెంకటరాజు, రాజ్ కుమార్, తరుణ్, నిలయ్,సాయి, సత్యనారాయణ, దామోదర్,సమీర్, ఫణి, శిక్షణ పొందుతున్న 350 మంది బాలబాలికలు, యువత, బాలల తల్లితండ్రులు పాల్గొన్నారు

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో చిత్తశుద్ధి లేని పాలకులకు ప్రజలే బుద్ధి చెబుతారు.

**..ప్రభుత్వ భూములు ప్రైవేటు కార్యాలయాలకు లీజుల పేరుతో ఇచ్చే కన్నా పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి. -..సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:**
రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలు ప్రజా ప్రయోజనాల కోసం ఉన్న ప్రభుత్వ భూములను పార్టీ కార్యాలయాల పేరుతో లీజులకు తీసుకోవడం దుర్మార్గమని. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేని పాలకులకు ప్రజలే తనకు బుద్ధి చెబుతారు. పట్టణంలోని సాయిబాబా నగర్లోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి శ్రీనివాసులు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ సిపిఐ నాయకులు ప్రసాద్ రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటి వరకు ఇచ్చిన హామీలు అరకురా తప్ప అసలైన పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు భూమి ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారని అది ఇంతవరకు నెరవేరుకపోగా ప్రభుత్వ భూములను పార్టీ కార్యాలయాలకు తీసుకోవడం దుర్మార్గమని అన్నారు.
నంద్యాల జిల్లా ఏర్పడి నాలుగేళ్లు పూర్తవుతున్న తరుణంలో, నాడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం వ్యవసాయ పరిశోధన సంస్థ భూములను కలెక్టరేట్, మెడికల్ కాలేజీ కోసం తీసుకున్నప్పుడు ప్రస్తుత మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ తీవ్రంగా వ్యతిరేకించారని వారు గుర్తు చేశారు. నాడు ప్రతిపక్ష నేతగా ప్రశ్నించిన ఫరూక్, నేడు అధికారంలోకి రాగానే మార్కెట్ యార్డుకు చెందిన రెండెకరాల భూమిని ఏడాదికి కేవలం వెయ్యి రూపాయల లీజుతో టీడీపీ జిల్లా కార్యాలయం కోసం తీసుకోవడం దుర్మార్గమని గతంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిని విమర్శించిన మీరు, ఈరోజు అదే బాటలో ఎలా వెళ్తారని ఈ విషయం మీద ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించుకోవాలన్నారు. నంద్యాల పట్టణ శివారులోని చాబోలు, రైతునగరం వంటి గ్రామాల్లోనూ నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్ముకుంటున్న అధికార పార్టీ నాయకులు నిమ్మకి నీరెత్తినట్లు ఉంటున్నారు. పార్టీ కార్యాలయాల కోసం జీఓలు తెచ్చుకోవడంలో ఉన్న ఉత్సాహం పేదల ఇళ్ల స్థలాలపై ఎందుకు లేదని ప్రశ్నించారు. వెంటనే పట్టణ ప్రజలకు ప్రభుత్వ భూములలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, లేని పక్షంలో నిరుపేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు

# తిరుపతి ఎకనామిక్ రీజియన్‌కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి.

**..జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.**





**ఆంధ్ర ప్రగతి కర్నూలు, మే 07:** తిరుపతి ఎకనామిక్ రీజియన్‌కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు.
గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో తిరుపతి ఎకనామిక్ రీజియన్ ఏర్పాటు అంశం పై జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి ఎకనామిక్ రీజియన్‌కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అందుకు అవసరమైన డేటాను సిద్ధం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పరిశ్రమలు, ఏపీఐఐసీ, ఉపాధి, ఆర్ అండ్ బి, టూరిజం అధికారులను ఆదేశించారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ తిరుపతిలో ప్రారంభమైంది కాబట్టి, అక్కడి అధికారులతో సంప్రదింపులు జరిపి సిద్ధంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ డి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, సి పి ఓ భారతి, పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, ఉపాధి కల్పన అధికారి దీప్తి, టూరిజం అధికారి లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష లో ఉత్తమ మార్కులు సాధించిన వారిని అభినందించిన జాయింట్ కలెక్టర్.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు, మే 07:** సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష 2026 ఉత్తమ మార్కులు సాధించిన వారిని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అభినందించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష 2026 ఉత్తమ మార్కులు సాధించిన వారిని జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి దేశ సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు. కఠినమైన క్రమశిక్షణ, పట్టుదలతో చదివి సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు.. సైనిక్ స్కూళ్లలో లభించే శిక్షణను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో దేశ రక్షణలో కీలక పాత్ర పోషించాలని జాయింట్ కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లాలోని మరింత మంది విద్యార్థులు ఇలాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చేరేందుకు ఈ విజయం స్ఫూర్తిగా నిలుస్తుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

# నంద్యాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త.

**..నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 07:**
గత కొద్ది కాలంగా ఎదురు చూస్తున్న గుంతకల్లు- మార్కాపురం రైలు ఏర్పాటు ప్రారంభంకు దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం తెలిపారు. ఈ నెల 12 వ తేదీ మధ్యాహ్నం గుంతకల్లులో రైలు మొదలై నంద్యాలకు సాయంత్రం 4 గంటలకు వస్తుందన్నారు. ఈ ట్రైన్ గుంతకల్ లో ప్రతి రోజు సాయంత్రం బయలు దేరి నంద్యాలకు 8:30 కు చేరుకొని మార్కాపురం రోడ్డుకు రాత్రి 10:30 కు చేరుకుంటుందని, తిరుగు ప్రయాణంలో మార్కాపురంలో ఉదయం 4:30 గంటలకు స్టార్ట్ అవుతుందని, నంద్యాలకు 7:30 కు చేరుకొని గుంతకల్ కు 10:30 కి చేరు కుంటుందన్నారు. గత కొద్ది కాలంగా నంద్యాల నుంచి గుంతకల్ కి పగటి పూట ఎటువంటి ట్రైన్ సౌకర్యం కూడా అందుబాటులో లేదని గమనించిన తాను భారత పార్లమెంట్ లో ప్రస్తావించానన్నారు, అందుకు రైల్వే మినిస్టర్ అశ్విని వైష్ణవ్ ఈ ట్రైన్ ను ఏర్పాటును పరిశీలిస్తాం అని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు ఈ నెల 12 వ తేదీ గుంతకల్లు- మార్కాపురం వరకు కొత్త రైలు నడుస్తుందని, ఈ నెల 12 వ తేదీ సాయంత్రం 4 గంటలకు నంద్యాల రైల్వే స్టేషన్ లో ప్రజల సమక్షంలో ఈ రైలును ప్రారంభిస్తున్నామని, గుంతకల్లు వైపు పగటి పూట వెళ్లే నంద్యాల జిల్లా రైలు ప్రయాణికుల మేలు జరుగుతుందని, తన విన్నపాన్ని అంగీకరించి ఈ కొత్త రైలు మంజూరు చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# రైతుల గోడు పట్టించుకోని కూటమి ప్రభుత్వం


**-నంద్యాల మార్కెట్ యార్డ్ వద్ద వైసీపీ భారీ నిరసన.**

**..మద్దతు ధర ఏది.?**

**- మార్కెట్ యార్డ్ సాక్షిగా కూటమి సర్కార్‌పై విరుచుకుపడ్డ వైసీపీ నేతలు.**

**..రైతుల పక్షాన పోరాటం ఆపేది లేదు: ఎమ్మెల్సీ ఇసాక్ బాష హెచ్చరిక.**

**..ఆర్బీకేల వ్యవస్థను నిర్వీర్యం చేశారు: రాష్ట్ర సిఈసి మెంబర్ పీ.పీ. నాగిరెడ్డి విమర్శ.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ మే 07:**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలను గాలికొదిలేసిందని విమర్శిస్తూ నంద్యాల జిల్లాలో వైసీపీ శ్రేణులు గళమెత్తాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తూ.. నేడు నంద్యాల టేక్కే మార్కెట్ యార్డ్ వద్ద వైసీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర సిఇసి మెంబర్ పీ.పీ. నాగిరెడ్డి సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొని ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. రబీ, ఖరీఫ్ సీజన్లలో రైతులకు అవసరమైన యూరియా, పురుగుమందులను సకాలంలో అందించలేక ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేసిందని వారు మండిపడ్డారు.
ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. "రైతు పండించిన జొన్న, మొక్కజొన్న, వరి, పసుపు పంటలకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా.. ఆచరణలో మాత్రం కొనుగోలు చేయకుండా రైతులను నట్టేట ముంచుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు అందించి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సును విస్మరిస్తోంది" అని విమర్శించారు.
వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పార్టీలకు అతీతంగా రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, నంద్యాల మండల అధ్యక్షులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర సిఇసి మెంబర్ పీ పీ నాగిరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రత్న బాబు చౌదరి, నంద్యాల నియోజక వర్గ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ మాబున్నీ సా, వైసీపీ నంద్యాల మండల అధ్యక్షుడు



బసవేశ్వర రెడ్డి, నంద్యాల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శులు శివనాగిరెడ్డి, దేవనగర్ బాషా, గోస్పాడు మాజీ ఎంపీపీ ఆర్థర్ సైమన్, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, నంద్యాల జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృత రాజ్, టీవీ రమణ, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు,వైసీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యా ప్రమాణాలకు నంద్యాల నారాయణ కేంద్ర బిందువు..

**డీన్ లింగేశ్వర్ రెడ్డి.**

**-విద్యార్థులకు మోమెంటోలతో సన్మానం.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:** విద్యార్థులను ఉన్నత స్థాయికి చేరుస్తూ అత్యుత్తమ విద్యా ప్రమాణాలను పాటించడం నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల కే సొంతమని ఉమ్మడి కర్నూలు జిల్లా నారాయణ జూనియర్ కళాశాలల డీన్ పీ లింగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించే సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రత్యేకంగా నిర్వహించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను నంద్యాల నారాయణ కళాశాల ఏ.జి.ఎం. అంజన్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మోమెంటులతో సత్కరించారు. ఈ సందర్భంగా లింగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నారాయణ జూనియర్ కళాశాలల్లో ఉత్తమ బోధనా అందిస్తూ విద్యార్థులు ఉన్నతికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఏడాది అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చేందుకు తమ కళాశాల అధ్యాపకులు ఎంతో శ్రమిస్తున్నారని చెబుతూ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



లిఇంటర్ పరీక్ష ఫలితాల్లో విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులకు సత్కారం.. ప్రథమ సంవత్సరం ఇంటర్ లో నంద్యాల జిల్లాలోనే ఎంపీసీ విభాగంలో రుక్సానా దూదేకుల 467 మార్కులతో టౌన్ టాపర్ గా నిలిచింది. అంతేకాక ఎంపీసీలో హారిక తాతిరెడ్డి 466, అమీనా షేక్ 466, తేజ శ్రీ కోట 465, ధామం తన్మయి 465తో పాటు ఏ గ్రేడ్ లో 188 మంది విద్యార్థులు, బి గ్రేడ్ లో 43 మంది, సీ గ్రేడ్ లో 38 మంది విద్యార్థులు నిలిచారు. బైపీసీ విభాగంలో అలీనా 451 మార్కులతో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించింది. మనుదీప్ కరణం 450, కారెడ్డి అశ్లేష 449, వెంకట భవిత శ్రీ కుంచపు 448, సుష్మిత పెబ్బెటి 447, సేవిత దాసరి 446, అష్రాఫ్ షేక్ 445 మార్కులు సాధించారు. ఏ గ్రేడ్ లో 44 మంది విద్యార్థులు, బి గ్రేడ్ లో 36 మంది విద్యార్థులు నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్ష ఫలితాల్లో 987 మార్కులతో టాపర్ గా పిడతల రణధీర్ రెడ్డి, దివ్య శ్రీ నిలిచారు. పూజిషా 985, మహమ్మద్ ఆఫ్రిది ఖాన్ 984, ఈశ్వర వరప్రసాద్ ఖలీల్ ఖాజా లకు 982 మార్కులు, సౌమ్య 981, స్పందన, సాయి హర్షిత 980 మార్కులు సాధించారు. 980కి పైగా 10 మంది,



950కి పైగా 60 మంది, 900లకు పైగా 121 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో సరయు, నసీఫా 988 మార్కులతో టౌన్ టాపర్ గా నిలిచారు. ఫాతిమా అమ్రిన్ 985, నవనీత్ కళ్యాణ్ 984 మార్కులు సాధించారు. 980కి పైగా 6 మంది, 960కి పైగా 11 మంది, 900లకు పైగా 18 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.
ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు అభిమానులు శ్రేయోభిలాషులు తమ పిల్లలు సాధించిన విజయాలకు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002 AND PUBLUSHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM

# తస్మాత్ జాగ్రత్త.....!

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ మే 07:**
నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసినారు. ఈ కేసులో నిందితుడు ఎం. శ్రీనివాస రెడ్డి, వయస్సు 27 సంవత్సరాలు వెలమపేట, తూర్పు గోదావరి జిల్లా , పై సెక్షన్ 185 మోటార్ వెహికల్స్ చట్టం కింద కేసు నమోదు చేసి గౌరవ 2 వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్, నంద్యాల వారి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు విచారణ అనంతరం నిందితుడికి 3 రోజుల సింపుల్ ఇంప్రిజన్‌మెంట్ (జైలు శిక్ష) విధించినారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయక ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశాలు అధికంగా ఉన్నందున, ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నంద్యాల 3 టౌన్ పోలీసులు సూచించారు.

# గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నూతన మొబైల్ క్యాంటీన్ ప్రారంభం.

## ..మానవత్వానికి ప్రతీక గోళ్ళ రాజేష్. -..సేవా నిరతిలో అలుపెరుగని యోధుడు గోళ్ల రాజేష్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ మే 07:**
నంద్యాల పట్టణంలో గడచిన సంవత్సర కాలం నుండి ఆర్థిక సహకారాలు,సేవా సహాయ సహకారాలు,వైద్య సేవ సహకారాలు ఇలా ఎన్నో రకాల సేవా సహకారాలు,సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మానవత్వానికి ప్రతీకగా,మానవసేవయే మాధవ సేవగా నిదర్శనంగా నిలుస్తూ ముందుకు వెళుతున్నారు గోళ్ళ రాజేష్ ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ కార్యక్రమాల కార్య నిర్వాహకులు రిపోర్టర్ నూర్ భాషా ఆధ్వర్యంలో మొబైల్ కాంటీన్ లాంఛనంగా ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో నూర్ బాషా మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలం నుండి నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నంద్యాల నియోజకవర్గ ప్రజలకొరకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ఏర్పాటు చేస్తు వాటన్నిటినీ ఎక్కడా ఆపకుండా ప్రతి ఒక కార్యక్రమాలాన్నింటిని విజయపథంలో నడిపిస్తు ప్రజలందరి చేత ఆదర,అభిమానాలు,సహభాష్ అనిపించుకుంటూ అభినందనలు పొందుతున్నారు గోళ్ళ రాజేష్ అన్నారు.ఎవరు కూడా అర్ధాకలితో ఉండకూడదు ప్రతి ఒక్కరు కడుపునిండా తినాలి అని సదుద్దేశంతో ఒక రూపాయికే రుచికరమైన పుల్కా కర్రీ, పప్పు, కలర్ రైస్,కర్రీ,పప్పు రుచికరమైన భోజనం కౌంటర్ ని పట్టణంలో ఏర్పాటు చేసి గడచిన 8 నెలల నుండి నిరంతరాయంగా కార్యక్రమాలు కొనసాగిస్తూ ప్రజలందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకుంటున్నారు గోళ్ళ రాజేష్ ఈ నేపథ్యంలో ఈరోజు సేవా నిరతిలో అలుపెరుగని యోధుడుగా మరింత మంది ప్రజలకు కడుపునిండా అతి తక్కువ ధరకే కడుపునిండాలా మొబైల్ క్యాంటీన్ ని ఏర్పాటు చేసశారని మొబైల్ కాంటీన్ ప్రారంభించడానికి ముఖ్య ఉద్దేశం పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఈ మొబైల్ క్యాంటీన్ ద్వారా వీలైనంత ఎక్కువమందికి రుచికరమైన అతితక్కువ ధరికే ఆహారాన్ని అందించాలని ప్రధాన లక్ష్యంగా గోళ్ళ రాజేష్ ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు నూర్ బాషా ఈ సందర్భంగా తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని నూతన సంక్షేమ పథకాలను గోళ్ళ రాజేష్ ప్రజలందరికీ కూడా తీసుకొని వచ్చి ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని నంద్యాల నియోజకవర్గ ప్రజలందరు గోళ్ళ రాజేష్ ను ఆశీర్వదించాలని వారు కోరారు.

# ముస్లిం విద్యార్థులకు వరం 'తాలీం - ఏ - హునర్' పథకం

## ..కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత ఇంటర్మీడియట్, ఐఐటి-జేఈఈ, నీట్ శిక్షణ.

## నంద్యాలలో కరపత్రాలను విడుదల చేసిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:**
ముస్లిం పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'తాలీం - ఏ - హునర్' (వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్) పథకాన్ని ప్రవేశపెట్టిందని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు. గురువారం నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ పథకానికి సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ మైనారిటీ శాఖ మంత్రి నస్యం మొహమ్మద్ ఫరూక్ మరియు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ గారి చొరవతో ఈ అద్భుతమైన అవకాశం ముస్లిం విద్యార్థులకు దక్కిందని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన ముస్లిం విద్యార్థులు. ఎస్ ఎస్ సి లో 450 మార్కులు లేదా సీబీఎస్ఈ/ఐ సి ఎస్ సిలో 75% అంతకంటే ఎక్కువ మార్కులు సాధించి ఉండాలని అన్నారు . అలాగే తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి లేదా అల్ప ఆదాయ వర్గానికి చెందిన వారై ఉండాలన్నారు. ఎంపికైన వారికి కార్పొరేట్ కళాశాలల్లో 100% ఉచిత ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్యతో పాటు ఐఐటి-జేఈఈ, నీట్, ఎంసెట్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. విద్యార్థినులకు ఈ పథకంలో 33% రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. దరఖాస్తు గడువు 06.05.2026 నుండి 12.05.2026 వరకు వెబ్‌సైట్: **https://apwaqfboard.el91.com/REH/** నందు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులకు తేదీ 17.05.2026 న ముఖ్యమైన జిల్లా కేంద్రాల్లో ఓఎంఆర్ షీట్ ఆధారిత పరీక్ష నిర్వహించబడుతుందని అన్నారు . కర్నూలు మరియు నంద్యాల జిల్లాల పరిధిలోని అర్హులైన ముస్లిం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫయాజ్ గారు కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ తోడ్పాటుతో పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , ఉర్దూ డిఐ అస్మద్దీన్, ఇమాముల సంఘం అధ్యక్షుడు అంజద్ భాషా సిద్ధికి , కరీముల్లా, బెండకాయల ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు.

## ..జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే, 07:**స్వాతంత్రపోరాట సమయంలో స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి సందర్భంగా డిఆర్ఓ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ సుభాకర్, ఇంచార్జి సిపిఓ ఓబులేసు, హౌసింగ్ పిడి శ్రీహరి గోపాల్, మెప్మా పిడి వెంకట దాసు, డ్వామా పిడి సూర్యనారాయణ మూర్తి, మత్స్య శాఖ అధికారి హీరా నాయక్, డిఎల్డిఓ శివారెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ అధికారి లక్ష్మి నాయక్, జిల్లా పర్యాటక అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ బ్రిటిషర్ల పాలనలో ప్రజలు అనుభవిస్తున్న దురాగతాలను అరికట్టడానికి అందరినీ ఏకీకృతం చేసి బ్రిటిషర్ల పైకి విప్లవాన్ని ప్రారంభించారు. ఈ విప్లవ పోరాటంలో ఎందరో విప్లవ యోధులు వారికి చేయుతగా నిలవడంతో బ్రిటిషర్ల పై పలు దఫాలుగా దాడి చేశారు. ఇదే సమయంలో సీతారామరాజు ఆచూకీ కోసం బ్రిటిష్ ప్రభుత్వం మన్యంలోని గిరిజనులను లెక్కలేని ఇబ్బందులకు గురిచేయడంతో తన వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందిపడకూడదని 1924వ సంవత్సరం మే నెల 7వ తేదీన మంప ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సైనికులు బంధించారు. అనంతరం కొయ్యూరు సైనిక శిబిరంలో మేజర్ గుడాల్ వారిని కాల్చి చంపడం జరిగిందన్నారు. 1922 నుండి 1924 వరకు రెండు సంవత్సరాల పాటు మన్యం ప్రాంతంలో అసమానమైన వీరునిగా దేశ స్వాతంత్రం కోసం తృణ ప్రాయంగా ప్రాణాలను విడిచిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు అలుపెరుగని పోరాట స్ఫూర్తిని జీవితంలో అవలంబించుకొని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు.

# తమిళనాడులో విజయ్ సాహసం..!

## ..పవన్ కళ్యాణ్‌కు గుణపాఠమా..! ..చంద్రబాబుపైనా ఒత్తిడి.?

## ..సీఎం గా చంద్రబాబుని ఒప్పుకున్న పవన్ రేపు లోకేష్ ను కూడా ఒప్పుకుంటే జనసేన నేతలు ఒప్పుకుంటారా.?




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 07:**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత.. ఆంధ్రా, తమిళ్ రాజకీయాలను పోలుస్తూ పెద్దఎత్తున చర్చ జరుగుతోంది.
ఇదే సమయంలో టీవీకే చీఫ్ విజయ్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కూడా పోలుస్తున్నారు.
విజయ్ లాగా పవన్ కళ్యాణ్ కూడా ఒంటరిగా పోటీ చేయాలనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.
అయితే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు వేరు, తమిళనాడు రాజకీయాలు వేరని.. అలాగే పవన్ కళ్యాణ్, విజయ్ పార్టీలు పెట్టి, ఎన్నికల్లో పోటీ చేసిన సమయం, నేపథ్యం కూడా వేర్వేరనే విశ్లేషిస్తున్నారు.
ఈ క్రమంలో పొలిటికల్ అనలిస్ట్ ప్రొఫెసర్ నాగేశ్వర్ కూడా తన అభిప్రాయాన్ని తెలియజేశారు.
తమిళనాడు ఎన్నికల్లో టీవీకే విజయ్ విజయం.. పవన్ కళ్యాణ్‌కు గుణపాఠమా అంటూ జరుగుతున్న చర్చపై ఆయన స్పందించారు.
తమిళనాడులో టీవీకే విజయ్ తరహాలో.. ఏపీలో పవన్ కళ్యాణ్ కూడా తానే సీఎం అభ్యర్థి అంటూ ప్రజలకు మరో ఆప్షన్ చూపెడితే.. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీతో విసిగిపోయిన వారి ఓట్లు కన్సాలిడేట్ అయ్యే అవకాశం ఉంటుందని నాగేశ్వర్ అభిప్రాయపడ్డారు.
తమిళనాడులో డీఎంకే, అన్నాడీఎంకే పాలనతో విసిగెత్తిన ప్రజలు విజయ్‌కు ఎలా ఓటు వేశారో.. అలాగే పవన్ కళ్యాణ్ కూడా 20 శాతం మంది ప్రజల ఓట్లను సంఘటితం చేసే అవకాశం ఉంటుందన్నారు.
ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడూ కూడా 20 శాతం మంది మూడో వర్గంగా ఉంటారన్న ప్రొఫెసర్ నాగేశ్వర్.. ఆ ఓట్లను సంఘటితం చేసే బలమైన నేత ఉన్నప్పుడు ఆ ఓట్లు పడతాయన్నారు.
గతంలో ప్రజారాజ్యం పార్టీ సమయంలోనూ ఇదే జరిగిందని.. చిరంజీవికి కూడా 18 శాతం ఓట్లు వచ్చాయని నాగేశ్వర్ గుర్తు చేశారు.
వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు వంటి ఇద్దరు బలమైన వ్యక్తులతో పోటీపడిన సమయంలోనూ చిరంజీవికి 71 లక్షల ఓట్లు వచ్చాయని.. 17 సీట్లు ఏపీలోనే వచ్చాయని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ విడిగా పోటీ చేసి ఉంటే వైసీపీ, టీడీపీతో విసిగిపోయిన వారికి ఆశగా కనిపించేవారన్న ఆయన.. అయితే ఇక్కడ మరో విషయాన్ని గుర్తుపెట్టాలని అభిప్రాయపడ్డారు.
తమిళనాడులో డీఎంకే కంటే అన్నాడీఎంకే బలహీనంగా మారిందని.. కానీ ఏపీలో వైసీపీ ఓడిపోయి 11 సీట్లకే పరిమితమైనప్పటికీ తన ఓట్లు 40 శాతంగా ఉన్న విషయాన్ని గుర్తెట్టుకోవాలని అన్నారు.
రాజకీయాల్లో.. టైమ్, స్పేస్ ముఖ్యమని అభిప్రాయపడ్డారు.మరోవైపు తెలంగాణలో కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలనుకున్న కేసీఆర్, ఆ తర్వాతి ఎన్నికల్లో ఓడిపోయారని.. అలాగే తమిళనాడులోనూ జరిగిందని ప్రొఫెసర్ నాగేశ్వర్ విశ్లేషించారు.
ఏపీలో నారా లోకేష్‌ను ముఖ్యమంత్రి చేయాలని చంద్రబాబుపై కుటుంబసభ్యుల ఒత్తిడి ఉందనే వార్తలు వస్తున్నాయని.. తమిళనాడు ఎన్నికల ఫలితాల తర్వాత అది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.
చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే లోకేష్‌ను ముఖ్యమంత్రి చేయాలని కుటుంబం ఒత్తిడి పెంచే అవకాశం ఉందన్నారు.
అయితే చంద్రబాబును ముఖ్యమంత్రిగా అంగీకరించిన పవన్ కళ్యాణ్.. రాష్ట్ర విస్తృత ప్రయోజనాల దృష్ట్యా రేపొద్దున నారా లోకేష్‌ను కూడా ముఖ్యమంత్రిగా అంగీకరించవచ్చుని.. కానీ జనసేన నేతలు అంగీకరిస్తారా లేదా అనేదే ప్రధాన సమస్యగా పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో తమిళనాడులో టీవీకే విజయం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌మీద ఒత్తిడి పెంచే అవకాశం ఉందని ఆయన విశ్లేషించారు.

# రెడ్ క్రాస్ సేవలు ఎనలేనివి.

## ..రాష్ట్ర గవర్నర్/ఏపీ రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రెసిడెంట్ అబ్దుల్ నజీర్.

## ..ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా ఏపీ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల రెడ్ క్రాస్ చైర్మన్ లతో రాష్ట్ర గవర్నర్ సమావేశం.



**ఆంధ్ర ప్రగతి విజయవాడ మే 07:** ఆంధ్రప్రదేశ్లో రెడ్ క్రాస్ సేవలు అద్భుతంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మరియు రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ అబ్దుల్ నజీర్ తెలిపారు. రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు వైస్ చైర్మన్ రామచంద్రరాజు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరియు సీఈవో అశ్విని కుమార్ ఫరీదా ఐఏఎస్ రిటైర్డ్ గార్ల ఆధ్వర్యంలో విజయవాడ లోక్ భవన్ (గవర్నర్ కార్యాలయం) నందు జరిగిన ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గవర్నర్ అన్ని జిల్లాల రెడ్ క్రాస్ చైర్మన్ లకు ఆంధ్రప్రదేశ్ శాఖ సేవలలో దేశంలోనే మొదటి స్థానం సాధించాలని సందేశం ఇచ్చారు. రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు మాట్లాడుతూ.. వివిధ జిల్లాల్లో రెడ్ క్రాస్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరిస్తూ నంద్యాల జిల్లా కలెక్టర్ నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ రాజకుమారి గనియా ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్, జన ఔషధీ మెడికల్ షాప్, మీ ఇంటికి మీ డాక్టర్ ప్రాజెక్టు గురించి ప్రస్తావించి అభినందించారు. నంద్యాల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల విస్తరణకు సహకరించిన రాష్ట్ర కమిటీకి, జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు.రేపు నంద్యాల రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో, నంద్యాల ప్రభుత్వ హాస్పిటలలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.